

# పట్నమొచ్చిన పల్లె

## భూపాల్ · లేఖా నవలిక

నా ప్రియమైన చంద్రానికి!

ఇది నా ఆఖరి ఉత్తరం. 'పది రోజులైంది ఇంకా రాదేంరా? రాయదేంరా?' అనుకుంట నువ్వు కోపంతోటి ఎదురు చూస్తుండొచ్చు. నువ్వు చెప్పిన పనులన్నీ చేసుకొని రావాలెనంటే పది రోజులు సరిపోయ్యేది కష్టమే. మనం అమ్మేవి దబ్బున కొనేటోళ్ళు గూడ దొరకాలెగదా? ఐనా గొల్లకూ ర్మోళ్ళు కోమటి శావుకార్లు ముంగటికొచ్చింద్రు గనక దబ్బున అమ్మిన చింతచెట్లు నువ్వు చెప్పి నట్టే ఇచ్చిన, పసులను గొల్లల్ల కమ్మిన, కూళ్ళు చేసిన ఒడ్లు జెర్రన్ని వుంటే కోమటి శివ్వయ్య కిచ్చిన. రూపాయలన్ని లెక్క పెడితే ఏడు వేల రెండుమూర్లు అయినాయి. డాక్టరు పైసలియ్యవోతె ఇవ్వడొద్దు మల్లొచ్చినంక తీసుకుంటనన్నడు. ఊరిల ఒకరిద్దరి దగ్గర బదులు తీసుకున్నయి గూడ తీర్చేసిన. నువ్వు పంపిన పైసలు కర్సుగాలే.

అదిగా నీకు ఇంకొ సంగతి చెప్పాలె. నాయిన దగ్గర ఎనిమిది వందలున్నాయి. అవీ ఇచ్చిండు. ఎక్కడివి? ఎందుకు దాచి పెట్నవ్? అని అడిగితే ఎంతో బాధ పడుకుంట జెప్పిండు. 'తన అన్న తను చేసిన సంసారానికి కొసకు ఏమీ మిగులు లేదని, ఊరిల పాడు రాజకీయాలు ఎలగవెట్టి, తిని తాగి, ఎకురమెకురం భూమి అమ్ముకోని, తిరిగినమనీ అన్న పెండ్లిపెటాకులు లేకుంటనే కాలం జేసిండనీ, పెద్ద పెద్దోల్ల సోపతి వట్టి ఏ పని ఎందుకు చేస్తున్నమో తెల్వక కోసకు అన్న సచ్చే నాటికి సావుకు పైసలు కూడ లేకుండెననీ చెప్పిండు. ఇవ్వడు ఆడపిల్ల, ఒక ఇంటికి పోవలసింది కష్టపడి పని చేసి పెడుతుంటే సచ్చిన పీన్గ లెక్క బతుకుతున్న నన్నడు. రేపటి సంగతి చెప్పలేం. అన్న సచ్చినప్పటి లెక్క సావుకు పైసల్ లేని గతి నా సావుకు రావొద్దని ఈ ఎనిమిది వందలు ఎంతో భద్రంగ చెక్క సందూ కలదానుకున్నదట. వచ్చే రోజులు కనపడితే మందుగొల్లనే ఎవరి చెవుల నన్న ఈ సంగతేద్దామనుకున్నడట. ఇక ఎట్లైనా పట్నం పోతున్నం అన్నిటికీ చంద్రయ్యే ఉంటనని ఇవ్వడు చెప్పిండట.

ఇంకా ఈ ఊరి జనం "ఏపీ అమ్మొద్దు పైసలు గావాలెనంటే నీకియ్యనోళ్ళు ఎవరు? అసలు పోవొద్దు. నాయిన కోసం పోతే అన్ని అమ్ము డెందుకు?" అంట వాదనకు దిగింద్రు. ఏం మాట్లాడాలెనో తెలువనోళ్ళు కండ్ల నీళ్ళు దీస్త న్నరు." మల్లెప్పడొస్తరు? మల్లెప్పడొస్తరు?" అని అడిగి నాయనను చూసి "దబ్బున రాంద్రయ్యా" అనేటోళ్ళే ఎక్కువమంది.

నీ ఉత్తరంల చెప్పినట్టు ఆ బల్కంపేట డాక్టర్ రంగారావుకు తెలుసట. ఆడనేవుంటే దవాఖాన దెగ్గెరుంటదన్నాను. నాయిన శావసుస్తునున్నడు. ఇంకా ఆల్చం జేస్తే ఏమైతదో? ఇరువై తారీకున శనివారం పొద్దున బస్సు కొస్తున్నం. మలక్‌పేట లనే దిగుతాం. నాయనకు తెలుసట. నువ్వు ఆడికి తప్పకుంటరా. అక్కడ కొనుకోకుంట మనకున్న నీట సామాను దేస్తున్న. కప్పకునే పరుసుకునే బట్టలు కూడ తెస్త. ఏమన్న మిగిల్తె పప్పలు, చింతపండు, బియ్యం, నూనె గిసొంటివి తేవాల్నా ఈడనే ఎవ్వరికన్నా ఇచ్చి రావాల్నా అని చూస్తున్న.

చంద్రా! ఊరిడిసి, ఈ చేలూ సెలకలిసిరావా ల్నంటె బాధగానే వుంది. నువ్వు రాసిన ఉత్తరాలు జూస్తే పట్నమంత మేడిపండే అనిపిస్తది. మల్ల నువ్వేడుంటె ఆడనేనాకు పండుగనిపిస్తది. ఆడికొ స్తేనేనేం జెయ్యాల్నో? ఈడుంటే ఉలవకాయ, గడ్డి నువ్వుగాయ, సెనిగ కాయ, చేతికొచ్చిన సేలు నాల్గు రూపాయలు సంపాయించే కాలం. అన్నీ నీ ముంగట బలాదురే గదా. మూలకార్తి, నిన్ననే సంక్రాంతి వెలవెట్టింద్రు. మడికట్లల్ల వచ్చి కొసం జనన్నలు అలుకుతున్నరు. ఇవ్వన్నీ రేవు రేవు కని పించవేమో! అన్నీ మర్చి పోతనేమొ! చేతి నిండ పనిలేక పిచ్చి పిచ్చి గుంటదేమో! ఇన్నితార్లు మనసు కొట్టుమిట్టాడుతుంది. ఐనా నాయిన కోసం రావాలె, అయిన మంచిగావాలె. నీ కోసం రావాలె. మనం కొత్త కాపురం మొదలు పెట్టాలె. ఈ పైసలు పెట్టి ఇంకా రెండు మూడు బర్లను కొందాం. నువ్వూ, నేను కలిసి పనిచేద్దాం. నాయిన మనకు తోడుగుంటడు. మూడో తరగతి వరకే చదివి ఇడిసి పెట్టిన తమ్ముణ్ని పదివరకన్న చది విస్తే బాగుండుననిపిస్తుంది. అదీ మనం ఆలోచన చేద్దాం. నాయిన ఇంత బాగాలేకున్నా అవ్వడవ్వడు నీ సంగతులడుగుతున్నడు. ఒచ్చినంక అన్నీ చెప్త.

ఎనిమిది తొమ్మిది నెలల సంది లేంది ఈ ఇంకా ముందున్న మూడు రోజులెట్ల నడుస్తయా? అనిపిస్తుంది. గుండెల నిండ బాధ ఒక దిక్కు, నువ్వుకలుస్తవని చిక్కు చీకటి వొయ్యి వెలుతురు వూస్తున్న సంతోషమొక దిక్కు. నాయిన పెయ్యి భట్టోలెకాలుతుంది. ఈ మూడు నాల్గు రోజుల్ల నెత్తురు క్కకుంట వుంటే బతికి బైట పడ్డోడే అనుకుంట. గంట గంట ఘడియా లెక్క పెడు తున్న. ముండ్ల కంప లెక్క చిక్కువడ్డ మనసు దాంట్ల పూలు పూసిన మొక్క లెక్క నువ్వు మానికొస్తున్నవ్. బస్సు కాడికి తప్పకుంట ఒస్తవు.

నీ

వసంత.

16.2.'80


'ఉల్లి పండినా మల్లె పండినా సారవంతమైన భూములనే' అన్నట్టు ఆ కల్మషమెరుగని జంట అట్లా కలిసుంది. వసంత రాసినట్లుగానే చంద్రయ్య బస్ స్టాప్ దగ్గర వాళ్ళను కలిసిండు. వసంత తండ్రి పరిస్థితి ఇంకా క్షీణించి కనిపించింది. ఇక ఎక్కడ దిరిగినా బాగుండదని సక్కగ నెర్రగడ్డ టి.బి. హాస్పిటల్‌కి పొయ్యి దాంట్ల డాక్టరు రంగా రావు రాసిన 'చీటీ' చూపి అడ్‌మిట్ చేసింద్రు. మొదలే మాట్లాడి పెట్టిన బల్కం పేట కిరాయి ఇంటిల వసంత తమ్ముణ్ని. వసంతను వుంచి తనూ నాల్గు రోజులున్నడు చెంద్రయ్య. ఏ చిన్న వస్తువు కావాలన్న కొనలెనాయె, మనసిచ్చి మాట్లాడే టోల్ళు కనపడరైరి పట్నం వాతావరణం రాంగనే జెర్ర తికమక పెట్టింది వసంతను. ఇంతకన్నా ఎన్నో బాధలు వడ్డది కనుక 'నివ్వల మొలిచింది ఎండకు వాడిపోద'న్నట్టు వైద్యం తోటి పది రోజుల్ల కొంతల కొంత సమాధానపడ్డది.

వాళ్ళ తిండికి అన్ని ఏర్పాటు చేసి వారానికి ఒకటి రెండు రోజులు వుండి అక్కడ హాస్పిటల్ నుండి

ఇక్కడ తామున్న ఇంటివరకు అన్ని పనులు చూసుకున్నడు చంద్రయ్య. వంట చేసుడు, తండ్రికి టిఫిన్లు తీస్కపోవుడు తప్ప ఇంకేం పని లేకుండ మూడు నెల్లు గడిపింది వసంత.

ఆ రోజు వసంత తండ్రిని రాంగనే చూసిన డాక్టర్లు రెండు ఊపిరి తిత్తులు పూర్తిగా చెడిపోయినాయని తెలిసి బత్కడనే అనుకుని ఏవో ఏవ ఓమందులిచ్చి బతికినంత వరకు సరే అనుకున్నరు. సరిగ్గా మూడునెల్ల పది రోజులకు ఆయన పాణం విడిసిండు. చంద్రయ్య, కాపోళ్ళ పెద్దమ్మ, ఇంకా యువజన సంఘం దోస్తులు కూడ సావు చేసింద్రు. అగో అప్పడే వసంత తమ్ముడు కస్సు కస్సున దగ్గుతుంటే డాక్టరు చూసి పరీక్ష చేసి వానికీ ఆరోగమే సోకిందని చెప్పిండు. వసంత ఇక కాకి సోకం పెట్టింది. చంద్రయ్య కండ్ల పొంటి నీళ్ళు దుంకినయ్.

వసంత నొక్కదాన్నే అట్లా వుంచలేక పెద్దమ్మ తోటి మాట్లాడి చంద్రయ్య పెట్టే బెడ్ తీస్కోని బల్కంపేట కొచ్చిండు. ఉన్న ఒక్క బర్రెకు తోడు తన పైసలు, వసంత దగ్గరున్నవీ ఏసి, ఇంకా నాలుగు మంచి పాలిచ్చే బర్లను గాని కిరాయిల్లు పెద్దవి తీసుకుని బర్రె బర్రెకు బాంచలై పనిచేసుకుంట ఇద్దరు కలిసి గడ్డి కోసం మోపులు మోసి పాలు పిండుకుని సైకిల్ మీద బైటి రాతలు చంద్రయ్య పోస్తే ఇంటి దగ్గర రాతల వసంత చూసింది. చెంద్రయ్య ఎక్కడున్నా యువకులకు దగ్గరయ్యే గుణమున్నడు. అక్కడందరు ఎంటనే దోస్తులయ్యింద్రు. నోరు మంచిదైతే ఊరు మంచిదైతదన్నట్టు నెల రోజుల్లోనే వసంత బస్తీ స్త్రీలతో మంచిదని పించుకుంది. తమ్ముడి రోగం తెలిసిన రెండు నెల్లూ సరిగిగా మందులు వాడిచ్చి తొవ్వకు దెచ్చింది. నాల్గు నెల్లల ఆ పిల్లగాడు పూర్తిగా బాగైండు. సూస్తె సూస్త సంవత్సరం గడిచింది




రోజులు, వారాలు, కార్తులు మాసాలు లెక్క పెట్ట సాగింది. వసంత. ఆమెకు పట్నం బతుకు కంటే పల్లె బతుకే మేలనిపిచ్చింది. ఇక్కడ మనిషికి మనిషికి నడుమ పైసతోనే సంబంధాలు ఉన్నాయనీ, ఈ తెచ్చి పెట్టుకున్న ప్రేమలు తనకు నచ్చయనీ, చంద్రయ్యతో అన్నది. ఆమె మాటి తనవు మనసుకు అడ్డంగా చంద్రయ్య కూడ పోలేదు. ఆమె అప్పట్టే అప్పడప్పుడు ఊరికి పమొయ్యి ఊరి రాజకీయాలు పసిగట్టి, అందర్నీ పలకరిచ్చి రావట్టిండు. ఇదివరకే వసంత తీసిపెట్టిన సమాచారంప్రకారం ఊరిల ఎక్కనెక్కడ బంజర్లు, పోరంబోకు భూములున్నయో రికార్డుదీసిండు. ఎవరెవరి భూముల్ని ఎవరెవరు అగ్రాసనంగ సాగు చేస్తున్నారో గుట్టు రావట్టిండు.

ఇంకో సంవత్సరం గడిచిపోయింది. చంద్రయ్య ఎప్పడూ ఊరి కొచ్చి పొయ్యేది. చేస్తున్న పని అండ ఊరి పెద్ద పటేండ్లకు తెలుస్తనే వుంది. 'ఈడు ఏకు ఫొయ్యి మేకై వొస్తుండని'ఆళ్ళు కావ ఆలచన చెయ్యవట్టిరి. ఏది ఏమైనా ఈసారి ఊరికి, రాసియొద్దని అనుకున్నరు.

తెలివి తోటి మెలిగితే ఈ బతుకు పట్నంలనే గాదు పల్లెల్ల కూడ బతుకొచ్చుననీ, తమను నమ్మిన ఇవాలకు నిజం చెప్పి నీతి మాట చూపితే ఆ జనం బలానికి ఎదురు ఏ బలమూ రాదని, ముందు గాల్ల చేతలకెల్లి జార ఇడుసుకున్న భూమిని మల్ల తిరిగి సంపాయించాలెననుకున్నరు. బాగా యోచన జేసి ఉన్న బర్లనూ. బంధాలను అమ్మేసి వసంత, చంద్రయ్యలు తమ కలల పంటై పుట్టిన బాబును ఎత్తుకొని సామాన్లుసర్దుకొని తమ్ముడు తోడు నడుస్తుంటే తిరిగి ఊరి తొవ్వ పట్టింద్రు.

నీళ్ళు ఒచ్చేది తెలిసి పటేండ్లు ఇరవై మందికి బాగా తాగిచ్చి కట్టెలూ గొడ్డండ్లు ఇచ్చి అళ్ళు ఊరికి రాంగనే అంతు జూస్కమన్నరు. అది తెలిసిన ఊరి ప్రజలంత వసంత, చంద్రయ్యలంటడ తమ పానాలేనని మూడు మూర్ల మంది ఒక్కటే ఊరి పొలిమేరకు ఎదురు నొయ్యి ఆ ఒచ్చేటి అలుమగలను డప్పకొమ్ములతోటి, బాజా భజంత్రీల తోటి స్వాగతం చెప్పకుంట ఊళ్లెకు తోల్కొచ్చింద్రు.

—సశేషం



## నీటిపై నడిచే బల్లి

పూర్వకాలంలో కొంతమంది ఋషులు నీటిపై నడిచేవారని చెప్పేవారు. దీనికి హటయోగం అని పేరు. పై విద్యను అభ్యసించడానికి ఋషులు ఘోరతపస్సులు చేసేవారట. కానీ మధ్య అమెరికాలో తారసపడే బల్లి జాతికి చెందిన ఒక జంతువు సర్వసాధారణంగా నీటిపై నడిచి పోగలదు. ఇంకొక ఆశ్చర్యకరమైన విషయమేమంటే ఈ బల్లికి ఈతకొట్టడం చేతకాదు. శాస్త్రిజ్ఞులు దీనిని చూసి ఆశ్చర్యపడి ఆ బల్లి హటయోగ రహస్యం కనుక్కోగలిగారు.

దీనినొక సులభమయిన ఉదాహరణతో వివరించవచ్చు. గ్రామంలో పిల్లలు చిన్న చిన్న గుంటల దగ్గర, కొలనుల దగ్గర ఒక ఆడతారు. పిల్లలు సన్నగా ఫ్లాట్‌గా వుండే చిన్న రాయిని తీసుకుని దానిని ఫ్లాట్‌గా నీళ్ళల్లోకి విసురుతారు. ఆ రాయి నీటిపైనే వేగంగా ఎగురుకుంటూ చాలా దూరం పోతుంది. ఈ విధంగానే ఈ బల్లి ఒడ్డు చేరుతుందని చెప్పవచ్చు. కొలనులోకి వీచే రాయి ఎంత వేగంగా పోతుందో ఇంచుమించు అదే వేగంతోనే ఈ బల్లి తన వెనుకకాళ్ళ సాయంతో నీళ్ళపై నడుస్తుంది. ఒక్కసారి నీళ్ళలో పెట్టిన కాలు పూర్తిగా మునిగిపోకముందే ఈ బల్లి తన రెండు కాళ్ళు నీళ్ళపై పెట్టి మొదటికాలు తీసివేస్తుంది అని శాస్త్రిజ్ఞులు చెబుతున్నారు.

—పి.విజయ్‌వర్మ.